SAGAR BOREWELLS
Ph: 7981075683, 9652246869
Pro. M.Rameshbabu
Mangalagiri

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

Available Plots in Sriharipuram & Vijayawada
Call Us-
◆ 9100666208
◆ 0866-2452129

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):31 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం05-ఆదివారం11,జూలై 2021





## Admissions 2021 Open for SRM University-AP

### School of Engineering and Sciences (SEAS)

**B.Tech**
- Computer Science and Engineering
- Electronics and Communication Engineering
- Electrical and Electronic Engineering
- Mechanical Engineering
- Civil Engineering

**B.Sc. (Hons.)**
- Computer Science
- Applied Mathematics
- Integrative Biology
- Physics
- Chemistry

**M.Tech**

**Ph.D. In All Disciplines**

### School of Liberal Arts and Social Sciences (SLASS)

**B.Sc. (Hons.)**
- Economics
- Psychology

**B.A. (Hons.)**
- English
- History
- Liberal Arts

### School of Entrepreneurship and Management Studies (SEAMS)

**B.Com (Hons.)**

**B.B.A (Hons.)**

**MBA (General)**

**MBA (Banking & Financial Services)**

**MBA (Data Science) Business Analytics**

## Highlights

### PLACEMENTS STATISTICS
- Global Placement in Japan - ₹ 50 LPA
- Overall Placements - 100%
- No. of Companies Visited - 600*+
- Average Salary - ₹ 7 LPA
- Marquee, Super Dream and Dream Offers - 71%

(*All Campuses)

### GLOBAL COLLABORATIONS & RESEARCH INTERNSHIP
Partnership with reputed institutes: UC Berkeley, University of Wisconsin-Madison, IIT Chicago, EFREI France & Asia University (Taiwan)

### HIGHER STUDIES
Admissions Offers to study Master's at Top QS Ranked universities: University of Michigan, New York University, King's College London and many more!

Apply Online : www.srmap.edu.in/indian-admission

SRM University, AP - Andhra Pradesh, Neerukonda, Mangalagiri Mandal, Guntur District - 522240

Contact us at: 1800-599-2233 (Toll-Free)

www.srmap.edu.in | For queries, E-mail: admissions@srmap.edu.in

SRMUAP SRMUAP srmuap srmuap SRMUniversityAP

రాజధాని వార్తలు

కలం

# అమరావతి ప్రాంత అభివృద్ధి...

ఏపీ రాజధాని అమరావతి ప్రాంత అభివృద్ధి జరగవలసిందే. ఇప్పటికే ఏడు సంవత్సరాల అయింది. ఈ ప్రాంత రైతులు అమరావతి కొరకు తమ సారవంతమైన భూములను రాష్ట్ర రాజధాని ఏర్పాటుచేయటానికి 2015 లో భూసమీకరణ పథకంలో ఇచ్చారు. వీరిలో ఎక్కువ శాతం చిన్న రైతులు. ప్రభుత్వ వాగ్దానాలను నమ్మి తమ విలువైన భూములను రాజధాని అమరావతి అభివృద్ధి చేస్తారని ఇవ్వడం జరిగింది. రాజధాని ప్రాంతంతోపాటు ముఖ్యంగా రైతులకు భూ సమీకరణ ద్వారా ఇచ్చిన ఇంటి, వాణిజ్య ప్లాట్లను అభివృద్ధి చేయవలసి ఉంది.

గత ప్రభుత్వం ఇంటి, వాణిజ్య ఫ్లాట్ లను గుర్తించి రైతులకు కేటాయించింది. కానీ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయలేదు. అంటే మంచినీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ, ఇంటర్నెట్ సదుపాయాలను అభివృద్ధి పరచలేదు. ప్రణాళికలకే పరిమితమయ్యారు. ప్రభుత్వం చెప్పింది చేసినట్లయితే రైతులు, రాష్ట్ర ప్రజలు సంతోషించే వారు.

ప్రస్తుత ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల అయినప్పటికిని రైతులకు ఇచ్చిన ప్లాట్ల అభివృద్ధి గురించి స్పష్టమైన ప్రణాళిక ఇప్పటివరకు ప్రకటించలేదు. దాంతో స్థానిక రైతులు తమ భూములను ఇవ్వటం తప్పిదంగా భావిస్తున్నారు. ఒక సమగ్రమైన ప్రణాళికను రచించి తొందరలో అమలు చేస్తే భూములు ఇచ్చిన రైతులకు కొంతవరకు న్యాయం జరిగినట్లు అవుతుంది. ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం తప్పనిసరి.

# టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు - ఇబ్రహీం



**రాజధాని వార్తలు, మంగళగిరి :** మంగళగిరి నియోజకవర్గం టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు గా, పార్టీ వ్యవస్థాపక సభ్యులు, ఎం.డి ఇబ్రహీం నియామకం పట్ల, తాడేపల్లి మండలం, మల్లెంపూడి గ్రామం లో టిడిపి నాయకులు, పఠాన్ ఖాసిం ఖాన్ స్వగృహంలో ఇబ్రహీం కు మండల టిడిపి అధ్యక్షులు,కొమ్మారెడ్డి కిరణ్, గుంటూరు పార్లమెంట్ టిడిపి రైతు అధ్యక్షులు, కళ్ళం రాజశేఖరరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నూతక్కి ఏడుకొండలు, జిల్లా టిడిపి నాయకులు పటాన్ ఖాసీం ఖాన్, మండల టిడిపి ఉపాధ్యక్షులు, పటాన్ జానీ ఖాన్, బీసీ నాయకులు ఉయ్యూరు శీను బాబు, రైతు సంఘం నాయకులు, తమ్మ శంకర్ రెడ్డి, యువత నాయకులు, బొబ్బ రవితేజ, కొల్లి నాగార్జున, పఠాన్ అలీ ఖాన్ ,తదితరులు ఎం డి ఇబ్రహీం ను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు

# పోలీసు ఉద్యోగాలు

- **ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు**
- **వచ్చే జాబ్ క్యాలెండర్ నుంచి నియామకం**
- **డీజీపీ గౌతమ్ సవాంగ్**
- **ఈ ప్రభుత్వం ఈ రెండేళ్లలోనే 6,05,949 పోస్టులు భర్తీ చేసింది**
- **గత ప్రభుత్వం ఐదేళ్లలో 34,563 పోస్టులు మాత్రమే నింపింది..**

**రాజధాని వార్తలు, అమరావతి:** : పోలీసు శాఖలో రానున్న మూడేళ్లలో పెద్ద ఎత్తున నియామకాలు చేపడతామని డీజీపీ గౌతమ్ సవాంగ్ చెప్పారు. వచ్చే ఏడాది జాబ్ క్యాలెండర్ నుంచి ఏడాదికి 6,500 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. కొత్త నియామకాలపై యువత అపోహలు, సందేహాలు పెట్టుకోవద్దని సూచించారు. మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళల భద్రత కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో నియమించిన దాదాపు 15 వేల మంది మహిళా సురక్షా కార్యదర్శులకు మహిళా పోలీసుల హోదా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. వారికి కానిస్టేబుల్ తరహా విడతల వారీగా క్యాప్సుల్ శిక్షణ ఇస్తామని తెలిపారు.



ప్రస్తుతం రాష్ట్ర పోలీసు శిక్షణ కేంద్రంలో ఒకసారి 6,500 మందికి మాత్రమే శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉందని డీజీపీ గుర్తు చేశారు. కాబట్టి 15 వేల మంది మహిళా పోలీసులకు క్యాప్సుల్ శిక్షణ ముగిసిన తరువాత ఇతర రెగ్యులర్ పోలీసు నియామక ప్రక్రియపై దృష్టి సారిస్తామన్నారు. 2019-20లో ఇప్పటికే 3,057 కానిస్టేబుళ్ల పోస్టులను భర్తీ చేసి శిక్షణ ఇచ్చి విధుల్లో చేర్చుకున్నామన్నారు. ఇంకా 11,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

కొందరు నిరుద్యోగుల్లో అపోహలు సృష్టించేలా అవాస్తవాలను ప్రచారం చేయడం తగదని చెప్పారు. ఈ ప్రభుత్వం గడచిన రెండేళ్లలో మొత్తం 6,05,949 పోస్టులు భర్తీ చేసిన విషయాన్ని డీజీపీ గుర్తు చేశారు. వాటిలో 1,84,264 రెగ్యులర్ ఉద్యోగాలు, కాంట్రాక్టు పద్ధతి ద్వారా 19,701 ఉద్యోగాలు, ఔట్ సోర్సింగ్ ద్వారా 3,99,791 ఉద్యోగాలు, డీఎస్సీ ద్వారా 2,193 ఉద్యోగాలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 34,563 ఖాళీలు మాత్రమే భర్తీ చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన చెప్పారు.

## జగ్జీవన్ ఆశయాలు టీడీపీతోనే సాధ్యం

- అణగారిన వర్గాల అభివృద్ధికి జగ్జీవన్ కృషి ఎనలేనిది
- బీసీలు, దళితులకు అండగా నిలుస్తోన్న టీడీపీ
- జగ్జీవన్ ఆశయాలకు తూట్లు పొడుస్తోన్న వైసీపీ
- దళితులపై అట్రాసిటీ కేసులుపెట్టిన ఘనత జగన్ రెడ్డిదే
- జగ్జీవన్ వర్ధంతి కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎద్దేవా

**రాజధాని వార్తలు, అమరావతి:** స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 35 వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎం ఎస్.ఎస్. భవన్ లో జరిగిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ కు స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి చిరంజీవి కామెంట్స్:

-పేదల ఉన్నతికి, దళితుల భవిష్యత్తు కోసం ఎనలేని కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

-అణగారిన, బీసీ, దళితుల ఉన్నతికి, సమ సమాజ స్థాపనకు, సమాజ అభివృద్ధికి జగ్జీవన్ రామ్ కృషి చేసారు.

-పాఠశాలలో చదువుకునే రోజుల్లోనే అంటరానితనానికి వ్యతిరేఖంగా పోరాడారు.

-దళితులపైనే యస్.సి,యస్.టి ఎట్రాసిటీ కేసులు పెట్టి బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయాలను వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది.

-దళితుల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి.

-పేద, అణగారిన, బీసీ దళిత వర్గాలకు టీడీపీ అండగా నిలుస్తోంది.

-బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా అందరూ కృషి చేయాలి.

# కోవిడ్-19-మానసిక ఒత్తిడిని, కుంగుబాటును అధిగమించడం ఎలా?

## కోవిడ్-19

◆ **కోవిడ్-19 నేపథ్యంలో మానసిక ఒత్తిడిని, కుంగుబాటును అధిగమించడం ఎలా?**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ప్రపంచం మొత్తం కోవిడ్-19 కారణంగా ఎన్నడూ ఎదుర్కొనని గడ్డు పరిస్థితులు ప్రస్తుతం ఎదుర్కొంటున్నది. ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్-19 విపత్తు గురించి, మరణాలు గురించి టివిలలో మరియు వివిధ సమాచార మాధ్యమాలలో వచ్చే సమాచారాన్ని చూసి భయాందోళనకు గురవడమే కాకుండా వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యల వలన ప్రజలు బయటకు రాలేని పరిస్థితులు ఏర్పడి ఎక్కువ సమయం ఇంట్లోనే ఉండిపోవడం వల్ల మానసిక ఒత్తిడి మరియు కుంగుబాటుకు గురవుతారు.

**ఇలాంటి పరిస్థితుల్లో కొంతమంది ప్రజల్లో గమనించే లక్షణాలు:**

◆ఆందోళనగా కనిపించడం, ఒళ్ళంతా చెమట పట్టడం, శ్వాస పీల్చుకోవడంలో ఇబ్బంది, నోరు పొడిబారినట్లు అవడం, గుండెదడ వంటి లక్షణాలతో పాటు మానసిక ఒత్తిడి, అధికంగా ఆందోళన చెందడం, ఏ పనిమీద సరిగా దృష్టి పెట్టలేకపోవడం, ఆసక్తి చూపకపోవడం వంటి లక్షణాలు గమనించవచ్చు.

**పరిష్కార మార్గాలు:**

◆ మానసిక ఒత్తిడికి గురైనపుడు మనకు లభించిన సమయాన్ని సరైన కార్యక్రమాలు ఎంచుకోవడంతో పాటు సానుకూల దృక్పథం గల ఆలోచనలు చేస్తూ సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారా అనగా టివిలలో మానసిక ఉల్లాసం కలిగించేటువంటి కార్యక్రమాలు చూడడం

◆ ఆహ్లాదానిచ్చే సినిమాలు చూడడం, ఇంట్లోనే ఉంటూ బంధువులు మరియు స్నేహితులతో మాట్లాడడం, పజిల్స్ సాధించడం, స్టోరీబుక్స్ చదవుతూ ఉండాలి. అంతేకాకుండా ఒత్తిడిని అధిగమించడానికి, శరీర దారుఢ్యాన్ని పెంచుకోవడానికి వ్యాయామం, యోగా చేయడమే కాకుండా మంచి నిద్రతో సరైన విశ్రాంతి తీసుకోవాలి

మనిషి ఉల్లాసంగా ఉండడానికి ఈ క్రింది హార్మోన్లు ఎంతగానో ఉపయోగడతాయి. ఈహార్మోన్లు మనందరి శరీరంలో ఉంటాయి. వాటిని ఉత్తేజపరచడం ద్వారా మానసికంగా, శారీరకంగా ఉల్లాసవంతంగా ఉండవచ్చు. మనలో ఆనందాన్ని నిర్ణయించే హార్మోనులు నాలుగు:

1. ఎండార్ఫిన్స్
2. డోపామైన్
3. సెరిటోనిన్
4. ఆక్సిటోసిన్

ఈ నాలుగు హార్మోనుల గురించి మనం తెలుసుకుంటే మన జీవితాన్ని ఆనందదాయకంగా మార్చుకోగలం.

**1. ఎండార్ఫిన్స్**

◆ మనం ఏదైనా వ్యాయామం చేసినపుడు ఎండార్ఫిన్ హార్మోన్ విడుదల అవుతుంది. ఈ ఎండార్ఫిన్స్ మన శరీరంలో వ్యాయామం వలన కలిగే నొప్పులను భరించే శక్తిని ఇస్తాయి.

◆ నవ్వడం వలన కూడా ఈ ఎండార్ఫిన్ ఎక్కువగా విడదల అవుతాయి.

◆ ప్రతిరోజూ 30 నిముషాల వ్యాయామం చేస్తూ, చక్కటి హాస్య భరిత జోకులు చదువుతూ ఉండండి

**2. డోపామైన్**

◆ నిత్య జీవితంలో ఎన్నో రకాల పనులు చేస్తూ ఉంటాము. ఇవి వివిధ స్థాయిలలో మనలో డోపామైన్ హార్మోను ను విడుదల చేస్తాయి. దీని స్థాయిని పెంచుకోవడం వలన మనం ఆనందంగా ఉంటాము.

◆ ఇంట్లో చేసిన వంటను మెచ్చుకోవడం వలన వంట చేసిన వారిలో డోపామైన్ స్థాయిని మీరు పెంచగలరు. ఆఫీస్ లో బాస్ మీ పనిని మెచ్చుకుంటే మీలో డోపామైన్ స్థాయి పెరుగుతుంది.

◆అలాగే కొత్త బైక్/కార్ కొన్నప్పుడు, కొత్త చీర కొనుక్కున్నప్పుడు, కొత్త నగ చేయించినప్పుడు, షాపింగ్ కి వెళ్ళినపుడు మీరు సంతోషంగా ఉండడానికి కారణం ఈ డోపామైన్ విడుదల కావడమే.

**3. సెరిటోనిన్**

◆ఇతరులకు సాయం చేసినపుడు, వారికి మేలు చేసినపుడు ఈ సెరిటోనిన్ హార్మోన్ విడుదల అవుతుంది

◆మన స్నేహితులకు ఏదైనా మంచి పని చేసినపుడు మనలో సెరిటోనిన్ హార్మోన్ ఎక్కువగా విడుదల అవుతుంది.

◆ఇందుకు మనం ఏమేమి పనులు చెయ్యవచ్చు?

◆ స్నేహితుల ఇళ్ళకు వెడుతూ ఉండడం, మొక్కలు నాటడం, రోడ్ల గుంతలు పూడ్చడం, రక్త దానం, అనాథ సేవ, యువతకు స్ఫూర్తి కలిగించే కార్యక్రమాలు చేయడం.

◆ మంచి విషయాలు సోషల్ మీడియాలో, బ్లాగ్స్ లో పోస్ట్ చెయ్యడం. ఇలా మన సమయాన్ని, మన జ్ఞానాన్ని పంచుతున్నాం కాబట్టి మనలో సెరిటోనిన్ విడుదల అవుతుంది

**4. ఆక్సిటోసిన్**

◆మరపురాని సంఘటనలను గుర్తుచేసుకున్నపుడు, అలాగే మీ పిల్లలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నప్పుడు ఆక్సిటోసిన్ హార్మోన్ విడుదల అవుతుంది.

**మానసిక కుంగుబాటుకు గురయినపుడు:**

◆ మనిషి మానసికంగా కుంగుబాటుకు గురైనపుడు దాన్ని అధిగమించడంతోపాటు బలంగా ఉండేందుకు ప్రయత్నించాలి.

◆ వ్యాయామాలు చేయడం, ఇంట్లో వారికి పనుల్లో సాయం చేయడం, కుటుంబ సభ్యులతో సరదాగా మాట్లాడడం, కుటుంబసభ్యులతో కలసి ఉండడం చేస్తూ ఉండాలి.

◆ మరీ ఎక్కువ ఒత్తిడికి గురైనపుడు గదిలో ఒంటరిగా ఉండకూడదు. అలాగే ఇలాంటి సందర్భాలు ఎదురైనపుడు సొంత వైద్యం చేసుకుని ఇబ్బంది పడకుండా అందుబాటులో ఉన్న సరైన వైద్యున్ని సంప్రదించి తగిన సహాయం పొందాలి.

వైరస్ పై పోరాటంలో ప్రభుత్వం తీసుకునే కొన్ని కఠిన చర్యల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం తప్పకుండా ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూనే పైన చెప్పిన సూచనలు పాటిస్తూ ప్రజలు మానసిక ఒత్తిడికి, కుంగుబాటుకు గురవకుండా ఉండవచ్చు.

జాగ్రత్తగా ఉంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో!!

అజాగ్రత్తగా ఉంటే ఐసీయూలో ఐసొలేషన్ లో!!!

◆ డాక్టర్ అర్జా శ్రీకాంత్

Send your news via Whatsapp- 9440662699

# సీఎం జగన్ కడప పర్యటన - షెడ్యూల్

**రాజధాని వార్తలు,** కడప: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండురోజుల జిల్లా పర్యటన ఖరారైంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హరికిరణ్ ముఖ్యమంత్రి పర్యటన వివరాలను వెల్లడించారు. బద్వేలు, కడప, పులివెందుల, ఇడుపులపాయ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఈనెల 8, 9 తేదీల్లో పర్యటించనున్నారు. అక్కడినుంచి బయలుదేరి 1.50 గంటలకు తన నివాసానికి చేరుకుని 2.00 గంటల వరకు అక్కడే ఉంటారు.

8వ తేదీన..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉదయం 8.30 గంటలకు తన నివాసం నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

8.50 గంటలకు అక్కడి నుంచి విమానంలో బయలుదేరి 9.55 గంటలకు అనంతపురం జిల్లా పుట్టపర్తి ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

10.40 నుంచి అనంతపురం జిల్లాలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 1.45 గంటలకు పులివెందుల భాకరాపురంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

అక్కడినుంచి బయలుదేరి 1.50 గంటలకు తన నివాసానికి చేరుకుని 2.00 గంటల వరకు అక్కడే ఉంటారు.



2.15 గంటలకు ముఖ్యమంత్రి తన నివాసం నుంచి పులివెందులలోని ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ గ్రౌండ్‌కు చేరుకుంటారు.

2.25 గంటల నుంచి 3.00 గంటల వరకు అక్కడ పులివెందుల నియోజకవర్గానికి సంబంధించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు.

3.05 గంటలకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌నుంచి పులివెందుల భాకరాపురం హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

3.15 గంటలకు హెలిప్యాడ్ నుంచి బయలుదేరి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఎస్టేట్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

3.35 గంటలకు వైఎస్సార్ ఎస్టేట్‌కు చేరుకుంటారు.

3.40 గంటలకు వైఎస్సార్ ఎస్టేట్ నుంచి బయలుదేరి వైఎస్సార్ ఘాట్‌కు చేరుకుని 4.00 నుంచి 4.45 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు.

4.50 గంటలకు ఇడుపులపాయ వైఎస్సార్ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు.

9వ తేదీ..

ఉదయం 10.00 గంటలకు ఇడుపులపాయ ఎస్టేట్ నుంచి 10.10 గంటలకు అక్కడే ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

10.15 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 10.40 గంటలకు బద్వేలులోని విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

11.05 గంటలకు బహిరంగసభ ప్రాంగణానికి చేరుకుంటారు.

11.10 నుంచి 12.45 గంటల వరకు బద్వేలు నియోజకవర్గానికి సంబంధించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాల ఆవిష్కరణతోపాటు బహిరంగసభలో పాల్గొంటారు.

అనంతరం అక్కడి నుంచి 1.15 గంటలకు బయలుదేరి 1.20 గంటలకు కడప రిమ్స్ వద్దగల హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

అక్కడినుంచి బయలుదేరి 2.05 గంటలకు సీపీబ్రౌన్ గ్రంథాలయం చేరుకుని సీపీ బ్రౌన్ విగ్రహాన్ని ఆవిష్కరించి, వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు.

2.25 గంటలకు అక్కడి నుండి బయలుదేరి కలెక్టరేట్ సమీపంలో ఉన్న మహావీర్ సర్కిల్‌కు చేరుకుని కడపకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు.

3.30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 3.45 గంటలకు వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియానికి చేరుకుంటారు.

3.50 నుంచి 4.20 గంటల వరకు స్టేడియంలో అభివృద్ధి పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు.

4.25 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి రిమ్స్ వద్ద ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

4.45 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 4.55 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

5.00 గంటలకు కడప ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో బయలుదేరి 5.45 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

# సింహాచలం భూముల అక్రమాలపై-విచారణకు కమిటీ

◆ మాన్సాస్ భూములపై కూడా..

◆ ఇద్దరు అధికారులతో ఏర్పాటు

◆ ఈ నెల 15లోగా ప్రాథమిక నివేదిక ఇవ్వాలని ఆదేశం

◆ టీడీపీ హయాంలో రికార్డుల నుంచి 840 ఎకరాలు తప్పించినట్లు గుర్తింపు

◆ రూ.12 వేల కోట్ల భూకుంభకోణంపై నిగ్గు తేల్చనున్న ప్రభుత్వం

**రాజధాని వార్తలు,** అమరావతి/దొండపర్తి (విశాఖ దక్షిణ)/విజయనగరంబీ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం ఆలయానికి చెందిన సుమారు రూ.12 వేల కోట్లు విలువ చేసే 840 ఎకరాల భూములను ఆలయ ఆస్తుల రిజిస్టర్ నుంచి తొలగించిన అంశంపై విచారణకు దేవదాయ శాఖ ఇద్దరు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు దేవదాయ శాఖ ప్రత్యేక కమిషనర్ అర్జునరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2013%--%19 మధ్య ఆలయ భూముల ఆస్తుల రిజిస్టర్లలో రికార్డుల ట్యాంపరింగ్ జరిగినట్టు ప్రాథమిక ఆధారాలు లభించాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీటిపై విచారణ జరిపేందుకు దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్-1 చంద్రకుమార్, విశాఖపట్నం డివిజన్ డిప్యూటీ కమిషనర్ పుష్పవర్ధన్‌లతో కమిటీని ఏర్పాటు చేశారు. అప్పట్లో మాన్సాస్ ట్రస్టు భూముల్లో జరిగిన అక్రమాలపైన కూడా ఈ ఇద్దరు అధికారులు విచారణ జరిపి ఈ నెల 15లోగా ప్రాథమిక నివేదిక అందజేయాలని ఆదేశించారు. సింహాచలం ఆలయ, మాన్సాస్ ట్రస్టు ఈవోలు విచారణ కమిటీ ముందు రికార్డులను అందుబాటులో ఉంచాలన్నారు. విచారణలో భాగంగా కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో పరిశీలించేటప్పుడు ఆయా అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

**టీడీపీ హయాంలో రికార్డుల ట్యాంపరింగ్**

సింహాచలం దేవస్థానానికి 2010లో 11,118 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. అయితే 2016 నాటికి ఇందులో 10,278 ఎకరాలే మిగిలాయి. 840 ఎకరాల భూములను ఆలయ రికార్డుల నుంచి తప్పించినట్లు దేవదాయ శాఖ అధికారులు తాజాగా గుర్తించారు. ఆలయ భూములు, ఆస్తుల పరిరక్షణలో భాగంగా జియోఫెన్సింగ్ ప్రక్రియ చేపడుతున్న క్రమంలో ఈ వేల కోట్ల రూపాయల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. దీనిపై ప్రభుత్వం జిల్లా అధికారులతో విచారణ జరిపించగా టీడీపీ ప్రభుత్వ హయాంలో రికార్డుల ట్యాంపరింగ్ జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. 2016లో అప్పటి సింహాచలం దేవస్థానం ఈవోగా పనిచేసిన కె.రామచంద్రమోహన్ ఆలయ భూరికార్డులను ట్యాంపరింగ్ చేసి వందల ఎకరాలను రికార్డుల నుంచి తొలగించినట్లు గుర్తించారు. అలాగే ఆయన మాన్సాస్ ట్రస్ట్ ఈవో (ఎఫ్ఏసీ)గా ఉన్న సమయంలో పలు భూ అక్రమాలకు పాల్పడినట్లు తేల్చారు. దీంతో ఆయనను విధుల నుంచి తప్పించి ఇప్పటికే ప్రభుత్వానికి సరెండర్ చేశారు. తాజాగా ఈ వ్యవహారాలన్నింటిపై సమగ్ర విచారణకు ప్రభుత్వం సిద్ధమైంది.



**మాన్సాస్‌లో ప్రారంభమైన ఆడిటింగ్**

మాన్సాస్ ట్రస్ట్ కార్యకలాపాలు, భూవ్యవహారాలపై గత కొన్నేళ్లుగా అనేక ఆరోపణలు, వివాదాలు తలెత్తుతున్నాయి. గత 16 ఏళ్లుగా ట్రస్టులో ఆడిటింగ్ జరగకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. దీంతో ప్రభుత్వం ట్రస్ట్ వ్యవహారాలతోపాటు భూములపై కూడా పూర్తి స్థాయిలో ఆడిటింగ్ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు మాన్సాస్ ట్రస్ట్ రికార్డులు, భూముల వివరాలను సేకరించే పనిలో ఉన్నారు. విజయనగరం జిల్లా ఆడిట్ అధికారి డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో అధికారుల బృందం కోటలో ఉన్న ట్రస్ట్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి సోమవారం రికార్డులను పరిశీలించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2004 నుంచి మాన్సాస్ ట్రస్ట్ ఆడిటింగ్ జరగలేదన్నారు. తమ విధి నిర్వహణలో భాగంగా ఏటా ఆడిటింగ్ చేసేందుకు నోటీసులిస్తున్నా ట్రస్ట్ పెద్దలు సహకరించలేదని చెప్పారు. ఇప్పటికీ దేవాలయాలు, విద్యాసంస్థలకు సంబంధించిన ఎటువంటి పత్రాలు తమకు అందజేయలేదని స్పష్టం చేశారు.

94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం:2015 Postal Regd No: GTR/84/2019-21

ATA - Atomobile technicians associan, Vijayawada extends warm greetings to the Hon'ble Chief Minister Y.S.Jaganmohan Reddy on over his 2year's of Governance,

▶ Babji Rajanala, President ATA
9394139239

# రాజధాని వార్తలు


RAJADHANI VARTALU

Show your loyalty to your LEADER !
Flash your presence in Style ! !
Buy domains to promote your
**LEADER**

**JAGAN4AP.COM**
**JAGAN4AP.ORG**

**Contact with quote :**
**domainregistry.india@gmail.com**
(Minimum offer $5000 each, discount if you buy both)

అమరావతి(Amaravati) సంపుటి(Vol):6, సంచిక(Issue):31, పేజీలు(Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం05-ఆదివారం11,జూలై 2021




## జిల్లా కలెక్టర్లతో సీఎం జగన్ స్పందన-వీడియో కాన్ఫరెన్స్





అమరావతి: అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో స్పందన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేపట్టారు. కోవిడ్ నివారణపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేయడంతో పాటు ఖరీఫ్ సన్నద్ధత, వ్యవసాయ రుణాలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణ ప్రగతి, గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ క్లినిక్స్ నిర్మాణంపై సమీక్ష చేపట్టారు. ఆర్‌వోఎఫ్‌ఆర్ భూముల అభివృద్ధిపై కూడా సీఎం జగన్ సమీక్ష జరుపుతున్నారు.

**If your Ad. needs to reach 2 Lakh users call @ 9 4 4 0 6 6 2 6 9 9**

## కేపీ ఉల్లికి అంతర్జాతీయ ఖ్యాతి

- **అంతర్జాతీయ జర్నల్ ఆఫ్ బయోలాజికల్ సైన్స్**
- **స్ప్రింగర్‌లో పరిశోధన పత్రం ప్రచురణ**
- **వ్యాధి నిరోధకతను పెంచే ప్లావినాయిడ్‌లు, ముదురు ఎరుపు రంగుకు ఆంథోసైనిన్‌లే కారణాలుగా పరిశోధనలో వెల్లడి**
- **జియోట్యాగ్ కోసం వైవీయూ వృక్షశాస్త్ర శాఖ యత్నం**
- **ఉల్లి పుష్పాల నుంచి మొక్కలు సృష్టి**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**: తల్లి చేయని మేలు ఉల్లి చేస్తుందనే నానుడి తెలుగునాట ఎంతో ప్రాచుర్యం.. అలాంటి ఉల్లిలో ప్రత్యేకమైన కేపీ ఉల్లికి అంతర్జాతీయ ఖ్యాతి దక్కింది. ఈ ఉల్లిపై వైవీయూ (యోగి వేమన విశ్వవిద్యాలయం) వృక్షశాస్త్ర విభాగం చేపట్టిన పరిశోధనల్లో పలు అంశాలు వెలుగులోకి రావడంతో దీని ప్రాధాన్యత పెరిగింది. దీనికి తోడు కేపీ ఉల్లిని ఈ ప్రాంత పంటగా జియోట్యాగ్ కోసం వైవీయూ వృక్షశాస్త్ర విభాగం ప్రయత్నిస్తుండగా, అంతర్జాతీయ ప్రఖ్యాత జర్నల్ ఆఫ్ బయోలాజికల్ సైన్స్ స్ప్రింగర్‌లో పరిశోధక పత్రం ప్రచురితమై ఖ్యాతిని మరింత విస్తరించేలా చేసింది.



### కేపీ ఉల్లిగా కృష్ణాపురం ఉల్లి

వైఎస్సార్ జిల్లా మైదుకూరు పరిధిలోని కృష్ణాపురంలో రైతులు ఉల్లి పంటను ఎక్కువగా పండించడంతో కృష్ణాపురం ఉల్లి (కేపీ ఉల్లి)గా ప్రసిద్ధికెక్కింది. కేపీ ఉల్లిని సలాడ్స్, సాస్, సూప్‌లలో విపరీతంగా వినియోగిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో అనేక రకాల పేర్లతో ఉల్లి వంగడాలను పండిస్తున్నప్పటికీ కేపీ ఉల్లి ఎగుమతి కావడానికి ఆరోగ్యపరంగా అత్యధిక ప్రయోజనాలు ఉండటమేనని పరిశోధకులు గుర్తించారు.

### వ్యాధి నిరోధకత పెంచే యాంటీ ఆక్సిడెంట్లు..

కేపీ ఉల్లిలో ఫినోలిక్ సమ్మేళనాలు సమృద్ధిగా ఉండటంతో పాటు అధిక యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం కారణంగా ఇందులో వ్యాధి నిరోధకతను పెంచే సామర్థ్యం ఉన్నట్లు వైవీయూ వృక్షశాస్త్ర పరిశోధకులు వెల్లడించారు. వైవీయూ వృక్షశాస్త్ర ఆచార్యులు డాక్టర్ పీఎస్ షావల్లీఖాన్ మార్గదర్శకంలో డాక్టర్ జి. విజయలక్ష్మి, ఇటలీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ సైన్స్, నేషనల్ కౌన్సెల్ పరిశోధకులు సంయుక్తంగా కేపీ ఉల్లిపై పరిశోధనలు సాగించారు.

ఈ పరిశోధనల్లో కేపీ ఉల్లికి ఒక ప్రత్యేకత ఉందని.. దీనికి సంబంధించిన విశిష్టతలను తెలియజేస్తూ 'ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ బయోలాజికల్ సైన్స్ స్ప్రింగర్'లో పరిశోధక వ్యాసం ప్రచురితమైంది. అలాగే, వైఎస్సార్ జిల్లాకు చెందిన కేపీ ఉల్లిని ప్రత్యేక వంగడం (లాండ్‌రేస్)గా పరిశోధకులు పేర్కొన్నారు. ప్లేవనాయిడ్ కంటెంట్, యాంటి యాక్సిడెంట్‌లు ఇందులో ఎక్కువని పరిశోధనల్లో తేల్చారు. కేపీ ఉల్లి ప్రత్యేకించి ముదురు ఎరుపు రంగును కలిగి ఉండటానికి కారణం అందులోని ఆంథోసైనిన్ అని గుర్తించారు. అదే విధంగా యాంటీ ఆక్సిడెంట్స్ అయిన ప్లావినాయిడ్స్ రోగ నిరోధకతను కల్గిస్తాయని శాస్త్రీయంగా నిరూపించారు. ఇందులోని లక్షణాలు మరే ఇతర రకాల్లో లభించవని పరిశోధకులు స్పష్టంచేశారు.

### జియోట్యాగ్ కోసం ప్రయత్నం..

కేపీ ఉల్లికి జియోట్యాగ్ (భౌగోళికపరమైన గుర్తింపు) పొందేందుకు వైవీయూ వృక్షశాస్త్ర విభాగం ప్రయత్నాలు ప్రారంభించింది.

జియోట్యాగ్ వస్తే కేపీ ఉల్లికి న్యాయపరమైన రక్షణ లభిస్తుంది.

ఈ వంగడాన్ని ఇతరులు అనధికారికంగా వినియోగించుకునే అవకాశం ఉండదు.

ఈ ప్రాంత ఉత్పత్తిదారులకు ఎగుమతుల విషయంలో ఆర్థిక ప్రయోజనం కలుగుతుంది. అందువల్ల ప్రభుత్వ గుర్తింపు సంస్థలు, రిజిస్టర్డ్ రైతు సంస్థలు ముందుకు వచ్చి సహకారం అందించి జియోట్యాగ్ లభించేలా చూడాలని వృక్షశాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ పీఎస్ షావల్లీఖాన్ కోరారు. మరోవైపు.. కేపీ ఉల్లిపై పరిశోధనలు చేసిన డాక్టర్ విజయలక్ష్మి దాని పుష్పాల నుంచి ఉల్లి మొక్కలు సృష్టించడం విశేషం.

VIT UNIVERSITY AP - vitap.ac.in

## పరిశుభ్రతే లక్ష్యంగా ఆగష్టు 15 నుండి క్లాప్ కార్యక్రమం

- అన్ని పట్టణాల్లో వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లు
- ఆస్తిపన్ను పెంపు 15శాతం మించకూడదని నిబంధన
- అపోహలు తొలగించేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తాం
- తుదిదశలో అమరావతి భూములపై విచారణ
- తెలంగాణ ప్రభుత్వం నీటివినియోగంపై మానవతా దృక్పథంతో ఆలోచించాలి
- పొరుగు రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకొనే ధోరణితో వుండాలి
- సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలి
- పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు
- విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయ అదనపు భవనాలు ప్రారంభించిన మంత్రి బొత్స
- ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేలా కార్పొరేటర్లు పనిచేయాలి
- నూతన పాలకవర్గానికి మంత్రి బొత్స సూచన

**రాజధాని వార్తలు,**విజయనగరం: పరిశుభ్రమైన రాష్ట్రంగా, పరిశుభ్రతలో దేశంలోనే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సంకల్పమని, ఈ లక్ష్యాన్ని చేరుకొనే దిశగా క్లాప్(క్లీన్ ఆంధ్రప్రదేశ్) కార్యక్రమం ఆగష్టు 15 నుంచి చేపడుతున్నట్టు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. వచ్చే ఏడాది ఆగష్టు నాటికి రాష్ట్రంలో ఒక మార్పును తీసుకువచ్చి రాష్ట్రాన్ని చెత్తరహితంగా, అన్ని ప్రాంతాలు అత్యంత పరిశుభ్రంగా రూపొందించాలన్నది లక్ష్యమని వెల్లడించారు. దీనిలో భాగంగా పట్టణాల్లో సేకరించిన చెత్త, వ్యర్థాలను ప్రాసెస్ చేసి మెన్యూర్, భవన నిర్మాణాలకు ఉపయోగపడే నిర్మాణ సామాగ్రిని రూపొందించేలా రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో క్లాప్ కార్యక్రమంలో భాగంగా ఇళ్ల నుంచి చెత్త, వ్యర్థాల సేకరణకు 4500 నుంచి 5 వేల వాహనాలు సమకూరుస్తున్నట్టు చెప్పారు. క్లాప్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మూడు చెత్తవేసుకొనే బుట్టలు అందిస్తున్నామని,, తడి, పొడి చెత్తలతో పాటు ప్రమాదకారకమైన వ్యర్థాలను వేసేందుకు మరో బుట్ట అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ బుట్టల్లో వేసే చెత్తను పారిశుధ్య సిబ్బంది ప్రతి ఇంటికి ఉదయాన్నే వెళ్లి సేకరించి వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌కు తరలిస్తారని చెప్పారు.

విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయ భవనంలో కొత్తగా నిర్మించిన రెండు, మూడో అంతస్థులను పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. రూ.1.48 కోట్లతో నిర్మించిన ఈ భవనాల్లో మేయర్, కమిషనర్ ఛాంబర్లు, మునిసిపల్ కౌన్సిల్ హాలు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి, ఎం.ఎల్.సి. సురేష్‌బాబు, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్ లాల్ తదితరులతో కలసి నూతన కౌన్సిల్ హాలులో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం నిర్మించిన కౌన్సిల్ హాలు చిన్నదిగా ఉన్నదని, ఇది నేటి కార్పొరేషన్ అవసరాలకు సరిపడే రీతిలో లేదని అందువల్ల కింది అంతస్థులో కౌన్సిల్ హాలు విశాలంగా నిర్మించేందుకు ప్రతిపాదనలు అందజేయాలని మునిసిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు.

### ప్రజలకు సేవలందించి మంచి పేరు తెచ్చుకోండి

నూతనంగా పాలకవర్గ ప్రతినిధులుగా ఎన్నికైన వారంతా ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా, వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే విధంగా పనిచేయాలని మంత్రి సూచించారు. తమను ఎన్నుకున్న ప్రజలకు మంచి సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే వార్డుల్లోకి వెళ్లి తాగునీరు, పారిశుధ్యం, ఇతర ప్రజావసరాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. రోజూ కనీసం రెండు గంటలపాటు వార్డు పర్యటనలకు కార్పొరేటర్లు సమయం కేటాయించాలన్నారు. ప్రజల నుంచి సేకరించిన సలహాలు, సూచనలు తమకు తెలియజేస్తే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకొని కష్టపడి పనిచేయాలని కోరారు.

### ఆస్తిపన్ను నూతన విధానంపై అవగాహన సదస్సులు

దేశంలోని పలు రాష్ట్రాల్లో విధిస్తున్న ఆస్తి పన్ను విధానాలు అధ్యయనం చేసిన తర్వాతే మన రాష్ట్రంలో ఆస్తివిలువ ఆధారంగా పన్ను విధించే విధానాన్ని ప్రవేశపెట్టామని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి పలు రాష్ట్రాల్లో అధికారుల బృందం అధ్యయనం చేసిన తర్వాతే పన్ను విధానంలో మార్పులు చేశామన్నారు.



గతంలో ఉన్న ఆస్తిపన్ను విధానం లోపభూయిష్టంగా ఉన్న కారణంగానే అందరికీ సమన్యాయం చేసే ఉద్దేశ్యంతో కొత్త విధానాన్ని తీసుకువచ్చామన్నారు. దళారుల ప్రమేయం లేకుండా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా వుండేలా కొత్త పన్ను విధానాన్ని తీసుకువచ్చామన్నారు. నూతన విధానంలో కేవలం ఏదైనా స్థలంలో నిర్మించిన కట్టడం వున్న ప్రాంతానికే(ప్లింత్ ఏరియా) పన్ను విధిస్తారని, ఖాళీ స్థలంపై పన్ను ఉండదని చెప్పారు. అన్ని మునిసిపాలిటీలు, నగర పాలకసంస్థల్లో కొత్త పన్నువిధానంపై పాలకవర్గ ప్రతినిధులకు అవగాహన కల్పించి అపోహలు తొలగించేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఆస్తిపన్ను అసాధారణ స్థాయిలో పెరిగే అవకాశమే లేదని, గతంలో విధించిన పన్నుపై 15శాతంకు మించి పెరుగుదల ఉండకూడదని నిబంధన విధించామన్నారు. 375 చదరపు అడుగుల విస్తీర్ణంకంటే లోపు వున్న ఇళ్లపై కేవలం రూ.50 మాత్రమే పన్ను విధించాలని నిర్ణయించామన్నారు. ఏ వర్గానికి ఇబ్బందిలేకుండా వుండేలా పన్ను విధానాన్ని రూపొందించామన్నారు.

### సుందర పట్టణంగా తీర్చిదిద్దుతాం

విజయనగరం జిల్లా కేంద్రాన్ని సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం అవసరమని మంత్రి బొత్స పేర్కొన్నారు. నగరానికి మాస్టర్ ప్లాన్ సిద్దమయ్యిందని దీనిని ప్రజల్లో పెట్టి అన్ని వర్గాల నుంచి దీనిపై సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. అందరి సూచనలు స్వీకరించాక వాటిని అందులో పొందుపరిచి తుదిరూపు ఇస్తామన్నారు. తారకరామ తీర్థసాగరం పూర్తయితే నగరానికి తాగునీటి సమస్య తీరుతుందని, అది త్వరగా పూర్తవుతుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఈలోగా నగరంలో నీటి సమస్యలేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

### అమరావతి భూములపై తుదిదశకు చేరిన విచారణ

అమరావతి భూముల అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని, ఈ విచారణ తుదిదశకు చేరిందన్నారు. అక్రమాలపై చర్యలు తీసుకొనే సమయంలో సాంకేతిక అంశాలను అడ్డుపెట్టుకొని కోర్టుల నుంచి స్టే తెచ్చుకున్నారని మంత్రి చెప్పారు. అమరావతి భూముల విషయంలో తప్పు జరిగిందని, బలహీనవర్గాల నుంచి బలవంతంగా భూములు లాక్కున్నారని, ఇది వాస్తవమని మంత్రి పేర్కొన్నారు.

### తెలంగాణ ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలి

కృష్ణా జలాలు సముద్రంలోకి వృథాగా పోకుండా రైతాంగానికి ఉపయోగపడేలా వినియోగించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలని మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. తెలంగాణతో కృష్ణా జలాల సమస్యల సామరస్యంగా పరిష్కారం కావాలని, ఇరుగుపొరుగు రాష్ట్రాలతో ఇచ్చిపుచ్చుకొనే ధోరణితో తమ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, అక్కడి ప్రభుత్వం కూడా ఇదే విధానంతో వుండాలన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ట్రిబ్యునల్స్, చట్టాలు ఉన్నాయని వాటికి అనుగుణంగా పరిష్కరించుకొనేందుకు ముందుకు రావాలన్నారు. నదీజలాలపై మన రాష్ట్రానికి ఉన్న న్యాయమైన హక్కులను వదులుకునే ప్రశ్నే లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం మనసు మార్చుకొని విద్యుత్ ఉత్పత్తి కోసం నీటి వినియోగాన్ని ఆపాలని కోరారు.

శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ మునిసిపల్ కార్యాలయం ఇరుకుగా ఉండి పలు విభాగాలు కార్యాలయానికి వెలుపల ఉన్న కారణంగా గతంలో ఇబ్బందులు తలెత్తేవని, ఇప్పుడు నిర్మించిన భవనాల కారణంగా ఆ కొరత తీరుతుందన్నారు. గత రెండేళ్లలో మూడు వందలకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతోపాటు ఆ పనులన్నీ పూర్తిచేస్తున్నామని చెప్పారు. నగరం అభివృద్ధికి మునిసిపల్ మంత్రి సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, ఎం.ఎల్.సి. సురేష్‌బాబు, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్ లాల్, మునిసిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ఆర్.డి.ఓ. భవానీ శంకర్, మునిసిపల్ ఇంజనీర్ కె.దిలీప్, కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ వర్ధంతి



◆ వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి

**రాజధాని వార్తలు,** అమరావతి: తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కైలే అనిల్ కుమార్, మల్లాది విష్ణు, సుధాకర్‌బాబు, అగ్రిమిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి పాల్గొన్నారు.



### మహనీయుల స్ఫూర్తితో..

ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ వంటి మహనీయుల స్ఫూర్తితో.. సమ సమాజం దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. మహనీయుల స్ఫూర్తితో ఎప్పటికప్పుడు ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కుబడి మాటలు కాకుండా ఆచరణాత్మకంగా సీఎం చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. అన్ని వర్గాల వారికీ మేలు జరిగేలా సీఎం అడుగులు వేస్తున్నారన్నారు. అన్ని వర్గాలకూ పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దేనని సజ్జల అన్నారు.

# రెండురోజుల్లో జరిగిన శంకుస్థాపనలు ఒక రికార్డ్-సజ్జల

**రాజధాని వార్తలు,**గుంటూరు: 'మెగా ఇళ్ల శంకుస్థాపన' కార్యక్రమంలో భాగంగా రెండ్రోజుల్లో జరిగిన శంకుస్థాపనలు ఒక రికార్డ్ అని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గృహ శంకుస్థాపనల్లో లబ్ధిదారులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. తండ్రికి మించిన తనయుడు అని సీఎం వైఎస్ జగన్ నిరూపించుకున్నారని కొనియాడారు. ఆనాడు వైఎస్‌ఆర్ తలపెట్టిన గృహనిర్మాణం అసాధ్యం అనుకున్నామని, దివంగత మహానేత వైఎస్‌ఆర్ ఇళ్ల నిర్మాణాన్ని సుసాధ్యం చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు సీఎం వైఎస్ జగన్ మరో ముందడుగు వేశారని తెలిపారు. వైఎస్‌ఆర్ మరణం తర్వాత ఇళ్ల నిర్మాణాన్ని చంద్రబాబు నిర్వీర్యం చేశారని, నివాస యోగ్యం లేని ఇళ్లను నిర్మించి బాబు చేతులు దులుపుకున్నారని సజ్జల దుయ్యబట్టారు.

అయితే సీఎం వైఎస్ జగన్ ఒక యజ్ఞంలా ఇళ్ల నిర్మాణాలను చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలోని 30 వేల ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు 25 వేల ఎకరాల ప్రైవేట్ ల్యాండ్ కొని పేదలకు ఇళ్లు ఇవ్వడం జరిగిందని చెప్పారు. వైఎస్‌ఆర్ జగనన్న కాలనీల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేశామని, నేడు ప్రతి లబ్ధిదారుడి కళ్లలో నిజమైన ఆనందం కనబడుతోందని తెలిపారు.

ఇళ్ల స్థలాలపై కొన్ని పత్రికలు వక్రీకరించి వార్తలు రాస్తున్నాయని సజ్జల మండిపడ్డారు. విషం కక్కుతూ సీఎం జగన్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటి విష పత్రికలను ప్రజలెవరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.

జగనన్న కాలనీల వల్ల చాలామందికి పరోక్ష ఉపాధి దొరకుతోందని,15 లక్షల ఇళ్ల నిర్మాణం వల్ల లక్షలాదిమందికి పని సృష్టించబడుతుందని గుర్తుచేశారు. కరోనా సమయంలో దాదాపు 16 లక్షల పనిదినాలు కల్పించడం జరిగిందని సజ్జల వెల్లడించారు.



# రూ.70 కోట్ల ప్రభుత్వ భూమికి ఎసరు...

◆ అమ్మో.. కొమ్మాలపాటి

◆ టీడీపీ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి కొనుగోలు చేసిన రత్నాలచెరువులోని ఏడున్నర ఎకరాల భూమి

◆ రత్నాలచెరువులో 7.5 ఎకరాలు కొట్టేసిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే

◆ ఎస్సీలకు ప్రభుత్వం కేటాయించిన భూములు కొని ప్లాట్లు వేసి విక్రయించుకున్న వైనం

◆ రూ.70 కోట్ల ప్రభుత్వ భూమికి ఎసరు

**రాజధాని వార్తలు,**మంగళగిరి: గుంటూరు జిల్లా మంగళగిరి రత్నాలచెరువును కొల్లగొట్టిన వైనం ఇది. సాగుచేసుకోమని పేదలకు ఇచ్చిన ఈ చెరువు భూమి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మారింది. తెలుగుదేశం పార్టీకి చెందిన పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఈ భూముల్ని కొని



వెంచర్‌వేసి విక్రయించి సొమ్ము చేసుకున్నారు. సుమారు రూ.70 కోట్ల ప్రభుత్వ భూమికి ఎసరు పెట్టారు. పట్టణంలోని 134 సర్వే నంబర్‌లో 94 ఎకరాల విస్తీర్ణంలో రత్నాలచెరువు ఉంది. కొన్నేళ్లుగా పేదలు కొందరు గుడిసెలు వేసుకుని నివసించసాగారు. ఇదే ఆక్రమణదారులకు అడ్డాగా మారింది. పేదల పేరుతో పెద్దలు సుమారు 24 ఎకరాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేసి సొమ్ము చేసుకున్నారు.

ఈ నేపథ్యంలో ఆత్మకూరు గ్రామంలో 2004కు ముందు పొలాలు కొని అభినందన హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో వెంచర్ వేసిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే ప్లాట్లు వాయిదాల పద్ధతిలో విక్రయించారు. వాయిదాలు కట్టిన వందలాది మందికి ఇప్పటికీ రిజిస్ట్రేషన్లు చేయకుండా తిప్పుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. అదే వెంచర్‌కు దగ్గరలో ఉన్న రత్నాలచెరువుపై ఆయన కన్నుపడింది. ఈ చెరువు భూమిని సాగుచేసుకునేందుకు ప్రభుత్వం కొంతమంది ఎస్సీలకు పట్టాలిచ్చింది. పట్టాలు ఇచ్చిన భూమిని విక్రయించకూడదని నిబంధన విధించింది. అయినా టీడీపీ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి ఎస్సీల వద్ద నుంచి 7.5 ఎకరాలను రూ.35 లక్షలకు కొనుగోలు చేశారు. ఈ భూమిలో ప్లాట్లు వేసి ప్రజలకు విక్రయించారు. రిజిస్ట్రేషన్లు చేసి రూ.70 కోట్ల మేర సొమ్ము చేసుకున్నారు.

## ఈ భూమిని తనకే ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

గత టీడీపీ ప్రభుత్వ పాలనలో మంత్రి లోకేశ్ రత్నాలచెరువు భూమి మొత్తాన్ని ఐటీ కంపెనీల పేరుతో తమ అనుచరులకు కట్టపెట్టేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో అప్పటి ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ జిల్లా కలెక్టర్‌కు ఒక వినతిపత్రం ఇచ్చారు. చెరువులో తాను కొనుగోలు చేసిన 7.5 ఎకరాలను తనకు వదిలిపెట్టాలని కోరారు. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే తన వద్ద ప్లాట్లు కొన్నవారు తనను డబ్బులు తిరిగి ఇవ్వమంటారనే ఆందోళనతోనే ఆయన ఈ వినతిపత్రం ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పటికీ ఆ భూమిలో కొంత కొమ్మాలపాటి చేతుల్లోనే ఉంది. రత్నాలచెరువు నకిలీ దస్తావేజుల అక్రమాలపై అధికారులు విచారణ జరుపుతుండడంతో వాస్తవాలు వెలుగుచూస్తున్నాయి. ఈ చెరువు భూమిని స్వాధీనం చేసుకునేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## లోకేశ్‌పై ఫిర్యాదు



◆ ఫిర్యాదు చేస్తున్న నారాయణరెడ్డి తదితరులు

**రాజధాని వార్తలు,** కర్నూలు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు ఎన్.నారాయణరెడ్డి సోమవారం కర్నూలు ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

గడివేముల మండలం పెసరవాయిలో హత్యకు గురైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వచ్చి.. జూన్ 18న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని సీఐ కళా వెంకటరమణకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని అవమాన పరచడమే కాకుండా, సీఎం వైఎస్ జగన్‌పై లోకేశ్ కుట్ర చేస్తున్నట్టు కనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు.

RAJADHANIVARTALU.COM

# రన్‌వే ను ఈనెల 15న...

◆ 15న నూతన రన్‌వే ప్రారంభం – జిల్లా కలెక్టర్ జె. నివాస్




**రాజధాని వార్తలు,** విజయవాడ-గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం విస్తరణలో భాగంగా నూతనంగా నిర్మించిన రన్‌వే ను ఈనెల 15న ప్రారంభించనున్నట్లు కలెక్టర్ జె. నివాస్ తెలిపారు. బుధవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎయిర్‌పోర్టు డైరెక్టర్ గిరి మధుసూదనరావు జిల్లా కలెక్టర్‌ను కలిసి విమానాశ్రయ విస్తరణ పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం 700 ఎకరాల్లో విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. ఈ పనులకు సంబంధించి ఎయిర్ పోర్టు అథారిటీకి జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు.

ఇంకా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, రహదారుల విస్తరణకు సంబంధించి రెవెన్యూ అధికారులతో సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విమానాశ్రయంలో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విమానాశ్రయం సమీపంలో ఏర్పాటు చేయనున్న ఫ్లై ఓవర్‌కు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నివాస్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో జీఎం మహ్మద్, వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

RAJADHANIVARTALU.COM


Andhra Pradesh State Skill Development Corporation
(Department of Skills Development & Training, Govt. of Andhra Pradesh)
Skill AP

Skill Connect Drive at St.Joseph's Degree College - Kurnool

Date: 08-JULY-2021 at 10:00 AM

Venue: St. Joseph's Degree College, Sunkesula Rd, Near Sri Noble Hospital - Kurnool

Muthoot Finance Now Hiring!

| Job Role | Junior Relation Executive | Probationary Officer |
| --- | --- | --- |
| Qualification | Any Degree (B.Tech not eligible) | MBA with 60% & above. |
| Salary(CTC) | Upto Rs.15,000/- Per Month | Upto Rs.15,000/- to 16,000/- Per Month |
| Passouts | 2019/2020/2021 | 2019/2020/2021 |
| Vacancies | 30 No's | 15 No's |
| Gender | Only Male Candidates | Only Male Candidates |
| Age | Below 30 Years | 25 Years |
| Job Location | Kurnool District | Kurnool |

Register at: www.apssdc.in
For More Details Please Contact: 6309872023 - Harikrishna
apssdc.in APState Skill Development AP_Skill

# వైఎస్సార్ కడపలో 'మను' పాలిటెక్నిక్ కళాశాల

◆ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఆధ్వర్యంలోపాలిటెక్నిక్ కళాశాల నిర్వహణ

◆ దేశంలోనే ఐదోది

◆ పదిలో ఉర్దూ సబ్జెక్టు లేదా ఉర్దూ మీడియంలో చదివిన వారికి అవకాశం

◆ మూడు బ్రాంచుల్లోప్రతి ఏటా 180 సీట్లు కేటాయింపు

◆ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**రాజధాని వార్తలు,** కడప ఎడ్యుకేషన్: మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మను) అనుబంధ సంస్థ అయిన మను పాలిటెక్నిక్ కళాశాల జిల్లా విద్యార్థులకు అందుబాటులో ఉంది. మను ఆధ్వర్యంలో 2018లో దీనిని దేవుని కడప వద్ద ఏర్పాటు చేశారు. ఇందులో ఇప్పటి వరకు రెండు బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం మూడో సంవత్సరానికి అడ్మిషన్లు జరగనున్నాయి.

ఈ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం కడప రిమ్స్ వద్ద 10.15 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఇందులో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్, మినిస్ట్రియల్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారి ఆర్థిక సహాయం రూ. 20 కోట్లతో నూతన భవనాలు నిర్మించారు. రూ. 5 కోట్లతో మౌలిక సదుపాయాలు, కళాశాల ఆవరణ మొత్తం ప్రహారీని ఏర్పాటు చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా బీహార్‌లోని దర్భంగా, ఒరిస్సాలోని కటక్, కర్ణాటకలోని బెంగళూరు, తెలంగాణలోని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో మాత్రమే ఈ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి.

### ఏ కోర్సులు ఉన్నాయంటే..

మను పాలిటెక్నిక్ కళాశాలలో మూడు రకాల కోర్సులు ఉన్నాయి. ఇందులో డిప్లమా ఇన్ సివిల్ ఇంజినీరింగ్, డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్, డిప్లమా ఇన్ మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సులు ఉన్నాయి. ప్రతి కోర్సుకు 60 సీట్ల చొప్పున 180 సీట్లు ఉంటాయి. ఈ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్‌తోపాటు 17 మంది (ఎన్ఐటీ, ఐఐటీకి చెందిన హెచ్ఓడీలు, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ) టీచింగ్, 10 మంది నాన్ టీచింగ్ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్, సెంట్రల్ లైబ్రరీ, అన్ని కోర్సులకు సంబంధించి వర్కుషాపులు ఉన్నాయి. వివిధ రకాల ఆటలు ఆడుకునేందుకు సువిశాలమైన ఆటస్థలం, క్రీడా పరికరాలు కూడా ఉన్నాయి. యూనివర్సిటీ నుంచి ఎవరైనా ప్రతినిధులు కళాశాల సందర్శనకు వస్తే వారు ఉండేందుకు వీలుగా గెస్ట్‌హౌస్‌ను ఏర్పాటు చేశారు.

### కళాశాలలో ప్రవేశానికి అర్హులెవరంటే...

మను పాలిటెక్నిక్ కళాశాలలో అన్ని కేటగిరీలకు చెందిన విద్యార్థులు చేరవచ్చు. ఇందులో ప్రత్యేకత ఏమిటంటే ఏ కేటగిరికి చెందిన వారైనా పదో తరగతిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో చదువుతున్న లాంగ్వేజీకి సంబంధించి మాత్రం ఉర్దూ సబ్జెక్టు లేదా ఉర్దూ మీడియంలో చదివే వారికి ఇందులో ప్రవేశానికి అర్హులు. ఇందులో చేరాలనుకునే వారు కచ్చితంగా ప్రవేశ పరీక్ష రాసి ర్యాంకు సాధించాలి. ర్యాంకులు సాధించిన వారికి కేటగిరీల(ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఫిజికలీ హ్యాండీక్యాప్, ఉమెన్ కోటా) వారీగా రోస్టర్ కమ్ మెరిట్ ప్రకారం సీట్లను కేటాయిస్తారు.

ఇందులో చేరే వారిలో అమ్మాయిలు ఏడాదికి రూ. 900, అబ్బాయిలు రూ. 2,350 ఫీజు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఇక్కడ చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్, నేషనల్ స్కాలర్‌షిప్ వంటివి కూడా వస్తాయి. ప్రస్తుతం ఈ కళాశాలలో ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, జార ండ్, బెంగాల్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు ఏపీకి చెందిన పలువురు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం కోవిడ్ కారణంగా ఆన్‌లైన్ తరగతులు మాత్రమే జరుగుతున్నాయి.

### జులై 12 తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు..

మను పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి జులై 12వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ప్రవేశ పరీక్ష జులై 30వ తేదీన జరుగుతుంది. కడప సమీపంలోని రిమ్స్ వద్ద నూతనంగా నిర్మించిన మను పాలిటెక్నిక్ కళాశాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పరీక్ష జరగనుంది. ప్రవేశ పరీక్షకు అమ్మాయిలు రూ. 350, అబ్బాయిలు రూ. 550 రుసుం చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులకు వచ్చిన ర్యాంకులను బట్టి రోస్టర్ కమ్ మెరిట్ ప్రకారం సీట్లు భర్తీ చేస్తారు.

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

కడపలో ఏర్పాటు చేసిన మను పాలిటెక్నిక్ కళాశాలను జిల్లా విద్యార్థులు వినియోగించుకోవాలి. ఈ కళాశాలలో డిప్లమా ఇన్ సివిల్ ఇంజినీరింగ్, డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్, డిప్లమా ఇన్ మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సులు ఉన్నాయి. ఈ మూడు కోర్సులకు సంబంధించి 180 సీట్లు ఉన్నాయి.

ఈ కోర్సులకు 6 సెమిస్టర్స్ పద్ధతిలో పరీక్షలు ఉంటాయి. ఇందులో 5 సెమిస్టర్స్‌కు పరీక్షలు జరుగుతాయి. 6వ సెమిస్టర్‌లో మాత్రం ఇండ్రస్టియల్ శిక్షణ ఉంటుంది. శిక్షణ సమయంలో విద్యార్థులకు స్టైఫండ్ కూడా వస్తుంది. ఇప్పటికే రెండు బ్యాచ్‌ల విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకుని బయటకు వెళ్లారు. మూడో సంవత్సరానికి సంబంధించి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం.

**– డాక్టర్ ఎండీ అబ్దుల్ ముక్సిత్‌ఖాన్, ప్రిన్సిపాల్, మను పాలిటెక్నిక్**

Reachout to 2 Lakh readers via Rajadhani Vartalu Call us

94406 62699

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com